# ఏకాదశోధ్యాయః

"యేమిటి చదువుతున్నావు? లోపలికడుగుంచిన సౌమిత్రి డ్రాయింగ్ హాల్లోకొస్తూ అడిగింది,

వస్తూనే ప్రశ్న వేస్తూ వస్తావేయీ. ఆసోఫాలోకూచో స్థిమితపడు మొహంజేవుఠించి యేదో బాధను మింగుతున్నట్టున్నది అన్నది సౌమిని పుస్తకం తొలగించి చూసింది,

యెప్పుడూ చేతులో పుస్తకమే పుస్తకప్పురుగని నిక్‌నేమ్ పెట్టచ్చు అన్నది సౌమిత్రి కుర్చీలో స్థిరపడుతూ వంటచేస్తు గూడా చదువుతావేమో? అన్నది నవ్వుమొహం పెట్టాలనీ చూస్తు.

బెర్నార్డ్‌షా అన్నీ హాస్యాలాడేవాడు ఓడ ప్రయాణంలో ఒకమ్మాయితో పరిచయమేర్పడ్డది. ఆ అమ్మాయినిగురించి తరుచూ స్నేహితులతో ముచ్చటించేవాడు ఒకస్నేహితుడడిగాడు. ఆమెపేరేమిటి? యేమోగుర్తులేదు, అన్నాడుటషా. మరి అంతగాయెందుకు గుర్తువస్తుంది అనడిగాడు మిత్రుడు,

వ్రతీమాటచివరా ఒక ప్రశ్న వేసేది అదే గుర్తువచ్చి చెపుతాను అన్నాడుటషా.

నువ్వు చాలా బయాగ్రఫీస్ చదివావని తెలుసులే. వాటిలోని బెణుకులు హాస్యం యెత్తుతూవుంటావు, యేం చదువుతున్నావో చెప్పరాదూ.

కనబడటం లేదూ భగవద్గీత, ఏకాదశోధ్యాయము.

నువ్వు పుస్తకం మూసి అటుంచితే కనవడలేదు. ఏకాదశోధ్యాయమెందుకు? యేదైనాడిటెక్టివ్ నవలగానీ కథగానీ చదావరాదా? కానన్ డాయిల్‌వి యిష్టంలేదా?

మాశావా యెన్ని ప్రశ్నలో అపరాధపరిశోధన సాహిత్యం చదివితే ఋషిఋణంతీరదు, స్క్రిప్ట్స్ చదివితే ఋషిఋణం తీరుతుందనిశాస్త్రం. భగవద్గీత ఉపనిషత్‌సారం దివైక్‌సాంగ్ అని దాని పేరు అదే వేదవ్యాస మహర్షిచెప్పాడు కృష్ణనిర్యాణం అలాపాడావేం మహర్షీ? పరమాత్మను బోయవాడా చంపేది? అనడిగారు సమకాలీకులు నేను ఉపనిషత్‌సారం పొందువర చాలనే జయగానం చేశాను కృష్ణనిర్యాణం అద్భుతంగా గానం చేయాలనిగాదు జయ అనే కావ్యంలో అభిమన్యుని వీరోచిత మైన మరణం అలానే ఘటోత్కచుని మరణం అద్భుతంగా అల్లాను ఈగీత చదవితే ఉపనిషత్తులు అర్ధమౌతై అవిజటిలంగా వున్నాయని గీతఅల్లాను. అన్నాడట.

నీకు చాదస్తం యేర్పడుతున్నది అంతసమాధానమా?

మళ్లా ప్రశ్నతోనే అంతమైంది ఆకలివేళా, భోజనంకాలే దేమో అన్సర్ టు ది పాయింట్ చెపితే మళ్లాప్రశ్నవస్తుంది పదకొండో అధ్యాయమే యెందుకంటే, విశ్వరూపసందర్శ నమున్నదందులో మొత్తం గీత పద్దెనిమిది అధ్యాయలు ఓపికా శ్రద్ధా భక్తీవున్నవాళ్లు తెల్లారుజామున గడగడా మొత్తం పారాయణ చేసేస్తారు.

పద్దెనిమిదే చాలాటైమ్ గొంతుబొంగురుకోదూ? సౌమిత్రి కళ్లు పెద్దవైనాయి.

ఒకగొప్పపరిశోధకుడు హాస్యంగావ్రాశాడు వేదాలు నేర్పిన బ్రహ్మలు, మరుపురాకుండా వుండాలనీ, పుణ్యం వస్తుందనీ, తెల్లారుజామున బ్రహ్మీముహూర్తనికల్లా స్నానం కానిచ్చేసి, కూచుని గోదురుకప్పల్లా అరుస్తూ వల్లెవేసేవారు

అలాగేగీతాను కొంతమంది అంతర క్తినమ్మకం లేక ఒకషట్కం చదువుతారు.

,షట్కం అటే?'

ఆరు అధ్యాయాలు గీత మూడుషట్కాలు. కొంతమంది నమ్మకం ఏకాదశోధ్యాయం చాలా అదిచదవనిదీ భోజనం కూడా చేయరు. భారతంలో, భాగవతంలో విశ్వరూపం చూపించినఘట్టాలున్నాయి. అదేదో మెస్మరిజంలాంటిదని భావిస్తారు.

అది చదివే ఓపికలేనివాళ్లేం చేస్తారు?

ఒక్కొక్క అధ్యాయంలో ఒక్కొక్కశ్లోకం యేరి, చదివేస్తారు మొదటిదిన కాంక్షే విజయం కృష్ణ వినలేక నీరసిస్తున్నావు భోజనం చేద్దామా భోజనంకానిచ్చే రాకపోయావూ! నా సంగతి తెలుసుగా చాదస్తమని.

చేయనిసైనా? దోవనపోయేవారిని పిలిచా భోజనంచేసిపొండి అంటాడు నేనేమో మిగిలేట్టు వండను సిరియాల కథ లాగా అతిధిలేనిదీ రోజూ గడవదు అన్నమూ సయించదు గృహస్తుకి ఒక్కోరోజు యిద్దరు ముగ్గురు కూడా పోగుబడుతారు గబాగబా కానీయి అని నవ్వుతూ అభినయిస్తాడు గృహస్తు.

పెళ్లినాటి ఒప్పందం? !అని ఆశ్చర్యపోయింది సౌమిని

మొదలులేదు శ్రీరామా మొలతాడు లేని గోచీ అని అదే జరగలేదు. మీదబడటం కాళ్లాగడ్డాలు పట్టుకోటంతో గార్హస్థ్యం అనే వూబిలోకి దిగబడ్డాం, నాకళ్లనూ చెవులనూ నమ్మాను అంతరాత్మ పెట్టే ఘోషవినలేదు సౌమిత్రి ముక్కుపుటాలదిరాయి గొంతబిగుసుకుపోయింది.

అయిపోయింది! సుళ్లు తిరగుతూ వరదలాగా ప్రవహించిన ప్రేమప్రవాహం నన్నగిల్లుతున్నదీ కడుపులో యెత్తు లేక కన్నీరు కట్టలు దాటుతున్నది ఆకలిలొంగదీస్తున్నది. అని సవ్వించి సౌమిని సౌమిత్రిని లేవదీసింది. అన్నీ బల్లమీద మార్చుకుని అందుబాటులో పుంచుకుని, అన్నం వళ్లెంలో చెయ్యివేసేప్పటికి ఒంటిగంట అయింది.

వీధి తలుపు చప్పుడయింది, సౌమిని అటుచూసింది. తలుపులు విడిబడినై ప్రిన్స్‌పాల్‌భార్యాగజలక్ష్మి అమెపూన్ చలమయ్య వాడే వంటవాడు, భంటోత్రు గురునాథం వాడే యింటి పనిచేస్తాడు డ్రైవర్‌నాగేష్ వచ్చేశారు లోపలికి.

యెన్నిసార్లు చెప్పనూ సౌమినీ, తలుపులుగడియ పెట్టకు మతిలేదాయేం మేమువచ్చి నప్పుడు తలుపులు తీసివుండాలి, వినవడదాయెం యెంతసేపటికీ తలుపుతీయవు? అని కరుకుగా కసిరినట్టు అన్నది గజలక్ష్మి.

అలాగే వున్నది మరి అన్నది సౌమిని కూరకటుపుకున్నది

యెంతసేపటినించీ తలుపు బాదుతున్నాము లోవ లెక్కడో కబుర్లాడుతూవుంటాలై పాయె. అమ్మగారొస్తారని తెలియదా? అన్నాడు చలమయ్య.

సౌమిత్రి చూపునిలబడిపోయింది సౌమని అన్నం తిను చల్లారిపోతున్నది అప్పడం నలిపేయి తోలులాగా అవుతుంది. అనికదిలించింది ఫ్రెండుని,

చాలా సేపు వెయిట్ చేయాలా నేను నించోలేను తలుపు దగ్గరపాట గిరిజాకరాటము తీయుమా పాడాలా" పెటకారం చెసింది గజలక్ష్మి.

అక్కర్లేదు ముందు మనుష్యులను పంపి తలుపుల్ని తీసి వున్నా యాలేదా అని చూసి, తీసిలేకపోతే దొడ్డివేపునించి వెళ్ళి లేదా షెడ్‌లోనించి వెళ్ళి వీధితలుపులతీసిరా అని వంపాలి. తర వాతే మీరురావాలి. తలుపులు తీసివుంచులే దొంగనవ్వుకుంటూ యెంతదిలాసా, యెంతచేవరాృ లోవనికి దూరి కాసెట్టీలున్న పెట్టి, కాళింగమర్దనం అల్లిక చేసిన కర్టెన్ తీసుకుపోయాడు. మరునాడుగానీ అవిపోయాయని గమనించలేదు కూడా అన్నం ముగించి సొంబారువడించుకున్న ది సౌమిత్రి నవ్వుతూ అన్నది.

నువ్వెవరో నాకు తెలియదు, ఇదేమో నిన్ను నాకు పరి చయం చేయలేదు. ఇదేంమర్యాద. దాన్నడిగితే నువ్వు జవాబిస్తున్నావే.

డ్రైవర్ నాగేష్ గుర్తు చేస్తున్నట్టు అన్నాడు మొక్క లిస్తానన్నారని వచ్చారు మాఅమ్మగారు యేవేవి తవ్వాలో చెపితే తవ్వితీసికెళతా నేను పోవాల ఆఫీసుకెళ్లి ధారగార్ని తేవాల. అంటూనే వాకిలివదిలి వెళ్లాడు నాగేష్, తక్కిన వారను సరించారు.

సౌమిని భోజనం పూర్తిచేసి చెయ్యికడుకుని తుడుచు కుంటూ వెళ్లేప్పటికి, గజలక్ష్మి చూపిస్తున్నది, చలమయ్యా కొమ్మలు విరుస్తున్నాడు, పనివాడు తవ్వితీస్తున్నాడు నాగేష్

బెండకాయలు వంకాయలు కోసిసంచీలో వేస్తున్నాడు కొత్తి మీర, పుదీనాకు మరో సంచీలో కూర్చాడు.

సౌమిత్రివచ్చింది కన్నార్పకుండా చూస్తూ నిలబడింది.

గజలక్ష్మి అంతాకలయజూసి, మొహాన నవ్వు పులుము కుని అన్నది. తలుపులుతీసిపెట్టి వచ్చాను వనివున్నాది తొంగి చూడటానికున్కడా తీరికలేదానీకు నన్ను చూసిపోతు వుండాలి, పిల్లాపీచూలేరు. అత్తా ఆడపడుచులేరు. అని యింకేదోగుర్తు వచ్చినట్టు అడగటం మరిచిపోతానే మోనన్నాట్టుచూస్తూ అడి గింది, సీతారాం అని వున్నదిట యెవరు? మరీ సంఘవిరుద్ధంగా స్వేచ్ఛగా తిరుగుందిట అని వినోదం కలిగినట్టునవ్వి మియిం టి కొస్తూవుంటుందా? అన్నాది.

అసలెవరో తెలియదండి అన్నది సౌమిత్రి

వస్తేనాకు ఫోన్ చేయి అసలుమని షేట్లావుంటుందో చూడాలి నోషల్లేడీ గదూ మేకప్ చూడాలి.

సౌమిత్రి తనవెనకనించి చెయ్యిముందుకు తీసింది. తాళం తాళం చెవీ మెరిశాయి.

అదెందుకూ? అనడిగాడు చలమయ్య.

మేటనీకి వెళ్లాలి లోపలికి గొడ్లు దూరబడకుండా గేటు తాళం వేసిపోతాము గిరుక్కునతిరిగి లోపలికెళ్ళిపోయిింది.

మూడుకావస్తున్నది డ్రాయింగ్‌రూమ్‌లో కుర్చీల్లోవున్నా రిద్దరూ. సౌమిత్రి ఆల్బకు తిరగేస్తున్నది, స్వామిన్ని పేము పళ్లెంలోని తమలపాకులందుకు ఈనెలుతీసి సున్నంరాచి, అన్ని పెట్టిబీడాతయారు చేస్తున్నది.

తీసుకో సౌమిత్రీ మిఠాయికిల్లీ? అని అందించింది.

నేర్చుకున్నావా? అని అందుకుని నోట్లోపెట్టుకున్నది. నవులుతుంటే తీయని యెర్రనిద్రవం యేర్పడితే మింగి, పాన్ బుగ్గగినెట్టింది యెదురుగా నిలువుటద్ద గోడకిబిగించివున్నది. దాంటోచూస్తుంటే పెదిమలు యెర్రబడటం కనిపించింది

ఒక పాన్‌షాపువాడు నర్సింగ్‌హోమ్‌నించి డిశ్చార్జ్ చేయబడి వచ్చాడు వళ్లుపూలూయివ్వటానికి వస్తే, నాకు నేర్పుతావా? అని నవ్వులాటకడిగాను. యేమేమీ సరంజామా రెడీ చేయాలో చెప్పాడు నేను సుగంధవక్కపొడి తయారుచేస్తాను నీరుసున్నం, కాచు ముక్కావేయించిన సోపు సిద్ధంచేశాను, నేర్పాడు కుటీరపరిశ్రమ అన్నమాట మాబంధుఒకామె వత్తులు చేసి ప్యాక్‌చేసి షాపుల్లోయిచ్చివస్తుంది. మరొకామె కొవ్వొత్తులు కొత్తరకంగా కుండిలోవత్తి వేసినట్టు వెలిగించిచూపించి వాటిని చౌకగా అమ్మిపెట్టమని షాపుల్లో లేడీస్ క్లబ్బుల్లో యిస్తుంది మరొక మంగళాతులు, నోము చేసేవిధానం కాసెట్టీలు తయారు చేయించి అమ్మిస్తుంది. బదులుగా కోలా వంపుతారు అమ్మిపెట్టినవారు.

నాకూ్కడానేర్పు. తీయగావుంది నోట్లోకరిగికడుపులోకి పోయింది ఆకు లేక్కడదొరుకుతాయి?

రెగ్యులర్‌గా తీసుకుంటూవుంటే వాళ్లేవచ్చి ఒకమోద యిచ్చిపోతాడు,

పనిమనిషివచ్చి వెళ్తూ తలుపులు మూయకుండా వెళ్ళి పోయింది. ఒకఫ్యూను వచ్చాడు దణ్ణంపెట్టి చేతులు కట్టుకు నిలబడ్డాడు. వినయం అభినయిస్తు మందహాసం చేశాడు.

యేంకావాలి? అన్నది సౌమిత్రి.

తమరికి తెలియూదా?

తెలియదు తెలిస్తే యెందుకడుగుతానూ"

తమరు మాదొరగారి బంగ్లా కొచ్చినప్పుడల్లా నన్ను చూస్తూనేపున్నారు. అని చేతులు నలుపుకున్నాడు డెంక్సర్ చూపించాడీమాట.

యేదొరగారూ? యేమతస్థులు? నన్ను చూశావూ? నేను నిన్ను చూశానూ? యేంపనిమిదవచ్చేదాన్ని యెంతసేపు వుండే దాన్ని? దొరగారు అందేవారానాకు వింటున్న సౌమిని నవ్వు దాచుకుని యెన్ని వన్నెల బాణాల్లాగా విసిరిందో వాడిమీదికి? అనుకున్నది.

ఫ్యూన్ యిబ్బందిగా చూశాడు గానీ తట్టుకున్నడు. సౌమిని వేపు తిరిగి, మీకూ గుర్తురాలేదమ్మా? మీరు వచ్చే వారే. అన్నాడు.

అలా ఒక అరగంట జిడ్డులాగా పట్టుకున్నాడాఫ్యూను. సౌమిత్రి సహనంకోల్పోయి. అసలు యిదెవరిల్లని నీవుద్దేశం? నువ్వు పేర్కొన్న ఫ్యూన్లు మాకులేరు మీబంగ్లాకొచ్చి అన్నావు. యెందుకొచ్చేవారూ అసలు పూన్య బంగ్లాలపెంటయెందుకు తిరుగుతారూ అనడిగింది. ఇదిఫారెస్టాఫీసరుగారి బంగ్లాకాదూ? అన్నాడాశ్చర్యం నటిస్తు.

కాదు.

అయితే మేడమ్‌దనరాముందు ఒక ఆఫీసరు ప్యూన్ను మరొక ఆఫీసరు యింటికి వెళ్ళి యీనాము తెచ్చుకునే ఆచారమున్నదీ జిల్లాలో ఒకరితో ఒకరికి పనిబడుతుంది గదమ్మా. అప్పుడు మేము పనిత్వరగా జరిగేట్టుచూస్తాము అని విశదీకరించాడా ప్యూను.

అలాగా ఒకటితేలింది, ఈనాము కోసం బయులుదేరి ఒక బంగ్లాకి చేరాల్సింది, మరొక బంగ్లాకి పిలవని పేరంటంగా వచ్చావు. అన్నది సౌమిని.

అలా అయినా యీనా మిచ్చి పంపాల్సిందే మేడమ్ వంగడముందు పైసారాల్చకుండా తన్నితగలేసారా మేడమ్ వ్రతివందగకీనామే. మీకు యివ్వాలని వున్నంతె యివ్వండి. వెళ్ళిపోకుండా స్థిరంగా నిలబడి చెయ్యిజాపాడు.

సౌమిని లేచివెళ్ళి పదినోటు తెచ్చియిచ్చింది. ప్యూను కళ్ళు పెద్దవైన వింతజంతువును చూసినట్టు ఆనోటువంక చూస్తూ అందుకోలేదు.

నన్ను అవమానిస్తున్నారు మేడమ్ నేనుజిల్లా ఆఫీసరు ప్యూనుని యాభై కళ్ళజూడాల్సిందే, నేను చాలా ఆనెస్ట్ సమర్థుడిని యెపని చెప్పినా చేస్తాను. చాతకాదు అనేమాటిలేదెన్నడూ వని చెప్పించుకోనేలేదు నేను. తలలోనాలుకలాగా పని అందుకోటమే నారికార్డు చూడచ్చు ఈరోజుల్లో పదిరూపాయలకే మేస్తుంది అవ్వలేననండి వెళ్లిపోతా కానిమీలేమి అందరికీ తెలిసిపోతుంది. అన్నాడు బెదిరిస్తూ చేయి—కదిలిస్తానే వున్నాడు.

సౌమిని యిలాయెంత మందికి యాభై చొప్పున పంచాలో; అని లోపల భయపడింది. ఆ ప్యూన్ సహజగుణం పైకి చూపించాడని తెలిసి తటపటాయించింది కాని మళ్లా వెళ్లి యాభై నోటు తెచ్చి అందించింది వాడా నోటునీలాక్కొని థాంక్సన్నా చెప్పకుండా వెళ్లబోయినాడు.

ఉండు. అన్నది సౌమిత్రి కాగితం కలం అందించింది

యేబంగ్లానించి వచ్చావో ఆ ఆఫీసరుగారిపేరు వ్రాసి సంతకంచేయి. అదే బంగ్లానించి మరో ప్యూను రావచ్చు అప్పు తెచ్చి అన్నా యివ్వాలిగదా సిద్ధంగా వుంచుకోవద్దూ అన్నది.

ఆ ప్యూను యెర్రగా చూసి, పళ్లుకొరుకుతూ యెదో అడ్రసు వ్రాశాడుగానీ సంతకం చేయకుండా పెన్నూ కాగితం బల్లమీద పడేసి చరచరా వెళ్లిపోయాడు.

ఒకరినొకరు చూసుకున్నారిద్దరూ.

సౌమినీ వెళ్లి గేటు మూసి వచ్చింది లోపలికొచ్చి తలుపు గడియ పెట్టింది దిమ్మరపోయినట్టు చూసింది సౌమిత్రి.

సౌమిత్రి గోడగడియారం వంకచూసింది పూవులులతలు తెల్లగా అందంగా కనబడుతున్న అద్దం ఫ్రేము వెనక తొమ్మిది న్నరయిందని పెద్దముల్లూ చిన్నముల్లూ చూపుతున్నాయి. రాత్రిచల్లబడి నిద్రవస్తున్నది రెండోసారీమూడోసారీ గూడా వడ్డించుకుంటూ తినటంవల్ల పొట్టభారీగావుండి కనురెప్పలు బరువెక్కుతున్నాయి. వాళ్లిద్దరూ యెదురెదురుబెడ్స్ మీదున్నారు బెడ్‌రూమ్‌లో. మధ్యగా డ్రేజ్ బల్లదాని మీదపత్రికలు, తలవేపునగోడకి బార్‌లైట్ వెలుగుతున్నది. సౌమిత్రి తన చేతులో వీక్లీ బల్లమీద పడేసింది.

సామిని కబుర్లు చెపుతూ నవ్విస్తున్నది.

మా పెత్తల్లి పూర్వకాలం మనిషి మొత్తం గీతబాలెడ్‌లాగా పాడేది పొద్దున్నే స్నానంకానిచ్చి తడిచీరతోనే, పూజా దండకాలు స్తోత్రాలూ కానిస్తూ పనివంటా వడ్డనా, ఫలహారం కానిస్తునే సూర్యుడుకి దణ్ణంపెడుతూ పొద్దుకూకేవేళ పొన్నపూవుల చాయ శ్రీసూర్యనారాయణా! అనిపాడేది నాకు అన్నం పెడ్తూ ఏకాదశోధ్యాయమే చదువుతుంటే అదే గుర్తువస్తుందిప్పటికీ వృక్షాలలోకెల్ల విశేమైన అశ్వత్థవృక్షమ్ము నేనేకిరీటీః మాసాలలో కెల్ల విశేషమైన మార్గశిరమాసమ్ము నేనేకిరిటీ అలా నడిచేది బాలెడ్. అని చెపుతుండగా డోర్ బెల్ మోగింది బయట మాటలు వినిపించాయి సామిని లేచివెళ్లి తలుపుతీసింది వెనకా తలే సామిత్రి కళ్లునులుపుకుంటూ, ఆవలించి చిటికలేస్తువచ్చి బరువైన కనురెప్పలెత్తితే కళ్లు యెర్రగావున్నాయి.

జాయింట్ కలెక్టర్ డలాలీఖంబోతు అభినయిస్తు అన్నాడు వీణమేష్టారు పొద్దున్నే యేడింటికల్లాపాఠం చెప్పటానికివస్తారు అమ్మగారు యెదురువీణలేదట మా అమ్మాగారు తన వీణ కిటికిలో వుంచితేపాడుపిల్లికిటికీ లోంచిదూరివచ్చి కిందికి దూకుతూ వీణతోసిందట రెండు మెట్లువూడినైట ఆయెదురింటా మెకి వీణవున్నది వట్టా యెంతజీతం పోస్తున్నాము మేష్టరుకి ఇవాళపాఠం జరక్కపోతే నష్టంగదూ. పో పోయివఖ్రటా అని వంపారు అమ్మగారు పొద్దున్నేవని రావీలుగాదుగంటే పాఠ రెడీగాపుండాలిట వీణ.

నాకు వీణరాదు మాయింట్లోలో వీణలేదే. అని నోటిమీద చెయ్యేసుకున్నది సామిని.

యేదుంటే అదే యివ్వండి. ఒట్టిచేతుల్తో తిరిగివస్తే తిడ తారమ్మగారు. అమెనోరు పెద్దది మాటాకరుకే. పిల్లంగోవి వున్న దివ్వనా అనడిగింది సౌమిని.

బేగియిచ్చేయండి పో వాల న్నాడాజానుబాహు

సౌమి! తిలోవలికెళ్ళి కోయావాడమ్మిన పిల్లంగోవి తెచ్చి యిచ్చింది. వాడు వెళ్తుండగా గేటుతీసుకుని ఒక పదహారేళ్ళ కుర్రాడెదురొచ్చాడు. వాళ్ళిద్దిరేదోమాట్లాడుకున్నారు. నౌకరు వెళ్ళిపోయాడు, కుర్రాడొచ్చాడు,

ఆచివరి కార్టర్స్‌లో సబ్‌జడ్జీగారి నౌకర్నంది రోకులచారా కట్టెలు కొట్టికత్తితెమ్మన్నారమ్మగారు దొడ్డంతా అడివిలాగా పెరిగిపోయిందిట పూలమొక్కలు నాటి కూరపాదులూ, అకు మడులు సిద్ధం చేయాలటనేను, రైతుబిడ్డని. విత్తవారు, నారూ తెచ్చినాను, తమ్మకాకర, పొట్ల, మచ్చలున్న చిక్కుడు విత్తనాలు, దొండవేరూ వీరక్కావాలా? ఇరవైరూపాయలిస్తే తెచ్చిస్తాను రెండుసార్లు వచ్చివెళ్లాను ఆనౌకర్ని చూసిలగెత్తి వచ్చాను. అన్నాడు చిరిగినటవల్ ఒంటిమీద కప్పుకున్నాడు నిక్కరు.

ఆషెడ్లో వున్నాయి తీసికేళ్లు, తలుపుతీసేవున్నాది నాకు విత్తనాలక్కర్లేదు.

మీరే తెచ్చియ్యండి మల్లా యెవరైనాపోతే, దొంగలాడా వంటారు,

సౌమిత్రి వెళ్లిషెడ్డులో లైటువేసి, రెండు వస్తువులు తెచ్చి రైతుబిడ్డకిచ్చి గేటువేపుచూసింది.

జిల్లాన్యాయాధిపతి భంట్రోతు, నెత్తిన తలపాగా దాని మీద పొడుగాటిసీసా,

బాబు యూరిస్ పరీక్ష చేయనిదీ కామెర్లజానోకాదో తేలదన్నారుట మాదొరవారు యూరినిచ్చిరమ్మన్నారు. ఈసీసా యెక్కడుంచాలి. రిపోర్టు పొద్దున్నే పంపాలట,

ఇంటోలాబ్‌లేదే నర్సింగ్‌హోమ్‌లో యివ్వాలి,

యే మోతెల్లు ఇంట్లోనేయిచ్చి రమ్మన్నారు మాధొరవారు అడ్డంలెగండి, యాడిపెట్టాల సూపితేచాలు అని ముందుకడుగేశాడు.

ఆషెడ్లోపెట్టు బాబురాగానే చెప్తా,

పగిలి పోద్దేమో సీసా పేరు తెలుసా?

తెలీదు చాక్‌పీసున్నదక్కడే సీసాపక్కన పేరువ్రాయి నేను హామీయిచ్చానని మీధొరవారితో చెప్పుచదువుకున్నావుగా

భంట్రోతు యికిలించి. ఆ. ఆ. అపనైంది విసుగెత్తై దాకా పరీచ్చకు అప్పియరైనా.

సౌమిత్రికి నవ్వూకోపంవచ్చాయి యెంతదాష్టీకం! అనుకుంటూ గేటుచప్పుడుకి అటు చూస్తే, వోపన్నెండేళ్ల పిల్ల ఆరిదాలాగా వచ్చి చేతులూ కళ్లూ తిప్పుతూ అడిగింది జొరంకొలిచే గాజువుల్నా పట్టమ్మన్నారమ్మగారు పెద్దమ్మగారికి సూది మందివ్వాలట మీరొచ్చియిస్తే బాధతగ్గుతాదట రాతిముగ్గు అయిపోనాది పొద్దున్నే యీధిలో ముగ్గేయాల కొంచెం ముగ్గు పాతడొక్కులో పోసి యీయండి.

సుద్దముక్కతో గీయచ్చు అన్నది సౌమిత్రి.

అదీ లేదు, యియాల వాకిట్లో ముగ్గేలేదు. పోనీ సుద్ద ముకేయాయి, అని నిలబడింది.

ముగ్గుడబ్బా చేతికిస్తు సౌమిని అడిగింది,

నేను డాక్టర్నని చెప్పారా మీఅమ్మగారూ? ఈపక్క క్వార్టర్సులోనే హెల్తాఫీసరున్నది ఆమెను రమ్మని ఫోన్ చేయమను జారంపుల్ల నిన్ననే అడిగి తీసుకెళ్లారు మరొకటిలేదు.

ముగ్గు అందుకుంటూ పిల్లఅన్నది అది దులుపుతుంటే మంచంతాకి విరిగిపోనాదిట మీకుసెవ్వద్దన్నారు అని నవ్వి నిర్గమించింది.

గౌరమ్మ అనే పనిమనిషి సుడిగాలిలాగా వచ్చింది, పదిరూపాయిలు అప్పుపెట్టు జీతమంతా అమ్మగారు అట్టిపెట్టుకున్నారు తాగుతావు వీవ్వను మంచి నిరలు కొనిస్తాను చీర చిరిగినాది అంటది కాపీనీలకి సుట్టపీకకీ గూడా పైసాలేదియాల అని లబలబలాడింది

నేనే యెందుకీయాలి? యింకావున్నారే మీవక్కన?

నిన్నే అడగమన్నది మరెవ్వరూయివ్వరుట తీర్చేస్తాగా అని తలగోక్కుంటూ నిలబంది

లేదు నెలాఖరుగాదూ ఆమెనె యిమ్మను మిగిలిన డబ్బుతోనె చౌకగా చీరలు కొనిమ్మను తక్కనవని వాళ్ళతో నీవు చెపితే వాళ్లూ అప్పుకోసం రావచ్చు ఆవేడుకా అయింది చెంబు

తాకట్టుపెట్టుకుని యిరవైరూపాయలిమ్మన్నా ప్రెసిడెంటు అమ్మగారు జోగమ్మ పనిమనిషి నేను చేబదుళ్లా యివ్వను, వడ్డీవ్యాపారం మూ చేయను, అని సౌమిత్రి యింట్లోకిదారి తీసింది. గౌరమ్మ యీసడించి తిట్లతూ యేడుస్తూ వెళ్ళి పోయింది సౌమిత్రికి నిద్రపడిబింది. కర్రకోసంచూస్తుఅన్నది.

అదితాగటానికి డబ్బు అడిగింది అంటుండగా పోస్ట్‌మాన్ వచ్చాడు. కవర్ అందిస్తు అన్నాడు.

సంతకం చేయాల మధ్యాన్నమొస్తే బెల్‌మోగలేదు. తలుపులేసివున్నాయి కరెంటుపోయిందేమో మీచుట్టుతిరగాల నేను. పెన్ను అందించాడు,

సౌమిని పంతకల వేసి పెన్ను యిచ్చేసింది.

డ్రింకుయీయండి రెండోసారివచ్చి బట్వాడా చేతాగదూ అని వెకిలి నవ్వునవ్వాడు. అది అందిస్తే తాగి నిప్పుపుల్లకావా లని అభినయించాడు.

సౌమిత్రి లైటరు తెచ్చియిచ్చింది సిగరెట్ ముట్టించి లైటర్ కిందబడేసి వెళ్లిపోయాడు.

ఇద్దరూ లోపలికి పోయితలుపు గడియపెట్టారు.

యెందుకలా అందరికీ లోకుకావాలి సౌమినీ?

విశ్వరూపచూపించిన వాడిచేతి కీలుబొమ్మలం విధి యిలా ఆడిస్తున్నది ఇందులో యేమున్నదో చదువుదాం రా.

మెట్టవేదాంతం లాగావున్నది నీజవాబు.

మొగుడు ముండా అంటే ముష్టివాడొచ్చి, ముండా ముషి అన్నాడట నాపేరుముండగాదే? అని ఆశ్చర్యపోయిం

దిట యిల్లాలు. యేమో మీఆయనలాపిలుస్తుంటే అదే నీపేరను కున్నాను అన్నాడట తల్లి దండ్రులు చేసిన ముద్దుమొగు డిచ్చిన పెద్దరికం అని ఒకసౌమెతవున్నది అలా అంటూ కవర్ లోపలికాగితం తీపింది సౌమిని.

మా అన్నకు జబ్బేమిటో తేలలేదు అల్పరా టిబియూ తేలాలి అందుకని తెస్తువ్నాను మాతల్లిని ఆపేప్పటికినా తాతలు దిగొచ్చారు చెల్లికి లివరు వ్యాధి అదివస్తున్నాది. వీలుంటే నర్సింగ్హోమ్ బెడ్స్ లేకపోతేయింటోనే యేమీతినలేకపోతు న్నాటు గనక మెత్తని ఉప్మా, సూవర్ సాఫ్ట్ బెడ్ సిద్ధంగా వుంచు ప్లేను నాలుగ్గంటలు లేటు అందుకనిరైలే శరణ్యం అయింది.

సౌమిత్రి కళ్లు పెద్దవైనై సౌమిని తలెత్తింది.

అయిపోంది: లేదు ఇప్పుడే విశ్వరూపంబిగనైంది. ఏకాదశ్యోయం చదువుతున్నాము పుణ్యం వద్దూ అనివవ్వింది.

యేదో నీదగ్గరకొస్తే, కలతలు వ్యధలూ మరిచిపోతా నని వచ్చాను సౌమినీ. రోలువచ్చి మద్దెలతో మొరపెట్టుకు న్నట్లున్నది. నేను వెళ్లనా వాళ్ళ రాకకోసం నువ్వు కళ్లల్లో వత్తులేసుక్కూచో వాలెమో అన్నది విచారంగా

యేవత్తులు వెలిగించనిదే పుణ్య మొస్తుందా: సిరియాల కథలో శివుని దర్శనమైంది కాదా ఒక్కొక్క శ్లోకం చదివినట్టు ఒక్కొక్కరోజు గడపగలగాలి.

అంబులెన్సు చప్పుడు విని సౌమిని తలుపు తీసిలైటు వేసింది. అంబులేన్సు నుండి స్ట్రెచర్ మీదరోగిని తెచ్చిలోవల

బెడ్‌మీదుంచారు హరికృష్ణా చెల్లీ పెట్టీ బెడ్డింగ్‌తో లోపలికొచ్చారు మేల్‌నర్సెస్ అంబులెన్సులో ధూరగానే, కారు కదిలి వెళ్ళిపోయింది.

చెల్లి వేరే గదిలోపడుకున్నది హరికృష్ణ అడిగిన వన్నీ అందించారిద్దరూ వేడినీళ్లతో తుడిచి, పొడిటవల్‌తో తుడిచి పొడరద్ది పొడిబట్టకట్టి, మెత్తనిసోఫాలోకూచో బెట్టాడు రోగిని నెర్లిలేచివచ్చి వేరే కుర్చీలోకూచున్నది తనకెమీవద్దన్నది.

అన్న చేత తినిపించి, వేడిపాలు తాగించి, మోసుకెళ్ళి బెడ్ మీదుంచాడు తమ్ముడు తనకేం అక్కర్లేదన్నాడు.

మరునాడు స్పెషలిస్టువచ్చాడు.

నర్సింగ్‌హోమ్‌లో బెడ్సులేవు స్టాఫులేదు రిపోర్టు టెంపరేచరు చదివాను. ఇక్కడేవుండనియ్యండి, ట్రీట్‌మెంట్ మొదలెట్టేద్దాం నర్సింగ్‌హోమ్ చుట్టుతిరగే బాధవుండదు మీకూనాకూ అన్నాడు సీరియస్‌గా. సామినికీ సౌమిత్రికీ ఇన్‌స్ట్రక్షన్సు యిచ్చారు పుష్టాగత మూడాలి పెరుగులో పంచదారకలిపి తినిపించాలి.

హరికృష్ణ చెల్లికెక్కించుకుని నర్సింగ్‌హోమ్‌కి దౌడు తీశాడు.

చెల్లికి డయట్ చూడాలి అమెవన్ను అమేచేసుకోగండట మూడోనాటింనించీ తెలిసినవారూ, బంధువులూ మిత్రులూ పరామర్శకు రాకపోకలు సాగించారు. వారికి రిఫ్రెష్‌మెంట్సు అందించారిద్దరికి ఒకరిద్దరికి భోజనం గూడా అభ్యాగతి కింద చేర్చి అమర్చారు.

హరికృష్ణ యింట్లోవుంటే తానే తయారు చేసి సర్వ్ చేసి క్లీన్ చేసేవాడు. పనివాళ్ళటుగా రావేరాదాదు కులంపోతుంది అని నవ్వాడు.

మీకుపోదా? అని సౌమిత్రి తలుపుచాటున నిలబడి నవ్వింది సౌమిని నోటిమీద వేలుంచి చూసింది.

అమధ్యాన్నం ఒకప్యూను అరడుగులమనిషి, తలపాగా రిస్టువాచీ, వచ్చి మెట్లుయెక్కుతూ నిలబడిపోయాడు.

బాబుకెట్లావుందో కనుక్కు రమ్మన్నా రమ్మగారు రోజూ రాలేకపోతున్నరుట అటోకి చాలావదుఋతున్నదట అరిల్లుచాలా దూరం యెట్లుందోనిని అదుర్దాట అన్నాడు

మీ అమ్మగారిపేరేమిటి సౌమిత్రి అడిగిలది

యేమోతెలీదు దొరేమో సిట్టీ అని పిలస్తాడు యేడు గురు కొడుకులు ఒకే ఒకకూతురు అకూతుర్ని తనవేపువారి కంట గట్టాలని అమ్మగారి కోరిక అందుకనే నన్ను తరిమింది ఇలా మాటాడేవాడు ఒకమెట్టు కిందవున్నా వీళ్లిద్దరితో సమానమైన యెత్తులోవున్నాడు పెద్దనోరు గొగ్గిపళ్లువదులై పొడుగైనై దుర్వాసనవస్తున్నది,

దొరవారికేం ఉద్యోగం?

సేవల వ్యాపారంలో అఫీసులో క్లర్కు బిన్న చెపితే వెళ్ళిపోతా నడవాల అఫీసుసైకిలన్నయివ్వరు టిసీలన్నా పోయురు బీనారి అడికియాడికి తొల్తారు,

నువ్వే నీకళ్లతో చూసివెళ్లి రిపోర్టియ్యి రా. అనిలోపలికి దారితీసింది సౌమిని చెప్పుఋ వదిలివచ్చి రెండుగదుల్లోకి చూశాడు వీధిలోకొచ్చారు సౌమిత్రిరిపోర్టు కాగితాలిచ్చింది.

అవిచూపితే వాటిని చదివితే యెట్లున్నదీ తెలిసిపోద్ది.

రాత్రిమంచి నిద్రలో వున్నారిద్దరూ హరికృష్ణ అంబులెన్సు లోనర్సింగ్‌హోమ్‌కి వెళ్లాడు ఆపరేషన్ జరిగినరోగికి బ్లీడింగు కట్టలేదుట బాండేజ్ తడిసిందట ఈబంధుసవ్రంతిని ఆపగలి గితే బావుండు అని కలవరించింది సౌమిని నన్నుపోనివ్వవు? అని గొణుతున్నది సౌమిత్రి విశ్వరూప సందర్శన చూడాలి పుణ్యమొస్తుంది. అంటున్నది సౌమిని.

డోర్ బెల్ మోగింది హరిక్రిష్ణేమోనని ఉలికిపడి లేచి వెళ్లితలుపుతీసింది సౌమిత్రి తల్లీ, అన్నా, దేశవాళీబెడ్డింగూ పెద్దచేతిసంచీ గొడుగూ చెప్పులూ లోపలికొచ్చాడు వారివెన కాలే మెల్లిగా ఒకగురువు వేషంలో ఒకనడివయస్కురాలూ వచ్చింది క్రకపోటూవేసుకుంటూ వచ్చింది.

యెవరు నువ్వు? మా అమ్మాయి యింటో లేదూ? రైలు స్టేషన్నించి ఫోన్‌చేశామే నంబరు తేలీదు. డైరెక్టరీ తెప్పించి వెతికి చేయాల్సివచ్చి ఆల్యమైంది నాకు ఒకకన్ను కనబడదు కొటరాక్టు అన్నీ మా అబ్బాయే చూడాలి వాకిట్లోగేటవతల యెదురు చూస్తూ నిలబడికనిపిస్తుందని ఆశించాము మా మోహనమర్యాదలేవీ? యేనాడున్నాయసలు? యెంతసేపూ వాడివేపు వాళ్లకి బ్రహ్మరథం పడుతుంది అని దండకం అందు కున్నది. చెప్పులువదిలి అన్నిగదుల్లోదూరుతూ సోదాచేసింది కగదిలో అటుతిరిగి పడుకు నిపున్నరోగికనిపించాడు మరొక గదిలోముసుగుతన్నిన మరొక రోగి కంటబడింది,

ఇంకాపస్తున్నారూ వీళ్లూ సిగ్గులేకపోతేసరి యేనాడేం చేశారు నాకూతురికి, ఉదకేసిపెట్టారా వేడుకచేశారా? ఆచారవం

తులు కాదనికొన్నాళ్ళు తతంగం శాస్త్రయుంగా లేదని, మరి కొన్నాళ్లూ అన్నీ యింట్లో కలుపుకుంటుంనని యింకొన్నాళ్లూ కులభేధంలేండా వన్లోవనివారిని పెట్టుకుంటుంద మరోమిష పెట్టి, దూరంగా వుండమనీ, సాధించిపోసీ, వేరువడాలని బోధిస్తున్నదని నిందలువేసి, అదేంజరగదు మా అబ్బాయి మమ్మలి వదలడు మాపక్షమేనని చాటుకున్నారు, వాళ్ళబ్బాయి సంపాదనంతా మాఅమ్మాయికి దఖలు పడుతుందని భయ పడ్డారు అదీ అసలు రహస్యం అరయుం తీరిపోయి తమకోసమే మూడొంతులు ఖర్చుచేస్తున్నాడని తెలివచ్చాక, రాకపోకలు సాగించారు యెమిటీబా రోగం సోదరునిపొమ్ము స్వాహా చేయుట మేనా దానికేదో పెట్టారు అని దండకం పూర్తిచేసి వచ్చింది.

సౌమినికి మెలకువ వచ్చి లేచివచ్చేప్పటికి, అన్న సంచీలలోంచి అన్నీ పైకితీసి మూతలు తీస్తున్నాడు. నిద్ర కళ్లతో చూసింది సౌమిని పళ్లెం గ్లాసూ మంచినీళ్లు సిద్ధం చేస్తున్నాడు డాయిగ్ హాల్లోనే రైలుగుడ్డలని తల్లీ, గురుపూ అభ్యంతరంలేవదీశారు. సంచీలోంచి పట్టుబట్టలు తీసి అందించాడు.

సౌమినికి నిద్రవదలింది బాత్‌లోలైటు వేసివచ్చింది.

వేడినీళ్లు వస్తాయి. కాళ్లూ చేతులూ కడుక్కుని బట్టలు మార్చుకోవచ్చు అని మందుగురువుకి ఆమె కర్రఅందించింది తీసికెళ్ళింది. సౌమిత్రి తల్లిని రెక్కపట్టుకు తీసికెళ్లింది.

నేను రైలులోనే కానీయమంటే, తొమ్మిదికల్లాతినేయుటం అలవాటంటే విన్నారుగాదు. రామ్మా ఇప్పుడైనా కానీ అంటున్నాడు కొడుకు,

తెల్లనిప్లాస్టిక్ బకెట్లో వేడినీళ్లు పడుతుంటే యిద్దరూ పని కానిచ్చి, బట్టలు మార్చుకునివచ్చారు.

సౌమిత్రి పదార్థాలు వేడిచేసి తెచ్చియిచ్చింది గురువుకి ఉప్మా కాఫీ అరటి పండు సర్వ్ చేశాడు కొడుకు తల్లికి మాములు భోజనం తాను బ్రెడ్డూ టీ

సౌమిని బెడ్ రూమ్‌లో లైటువేసింది తీసికెళ్ళి బెడ్ మీదుంచి దుప్పటికప్పాడు మందుసేవించారిద్దరు.

అవన్నీ తీసికెళ్లి దాడ్లో పడేయి పొద్దున్నె పనిమనిషి తోమి యిస్తుంది. పే చేస్తాను. మీరు కదగద్దు అన్నాడుకొడుకు,

హరికృష్ణవచ్చి వీళ్ళని చూశాడు క్లీన్ చేస్తున్న సౌమిని కంటపడింది. అంతవరకు అంతవరకు మేమే అని అరుస్తూ పులినాహ్వానిస్తున్న మేక పిల్ల, పులిని చూడగానే మౌనంగా నిలబడిపోయినట్టు నిలబడిపోయాడు తన వాళ్ళను తెచ్చుకున్నాప్పుడేరావాలా రభస, గలాటా చేస్తారేమో చిన్న సైజు దొమ్మి జరుగుతుందేమో.

సౌమిని పక్కలు మార్చి వచ్చి చూసింది.

గుడ్డలు మార్చుకోవాలి బూట్లు లివ్పుతారండి అని చెయ్యి పట్టుకుని బెడ్‌రూమ్‌వేపు లాక్కెళ్ళింది.

మరునాడు పొద్దున యెనిమిదింటి కల్లా అందరిస్నానం పానం అయ్యాయి డైనింగ్‌టేబిల్ పక్కన నిలబడి ఉన్న అల్లుడితో అత్త అన్నాది. నాకు కుడికాలు పడిపోతున్నది. ఒక

కన్నుశుక్షం ముదిరింది, యాత్రలుముగిద్దామని బయలుదేరితే నాసుపుత్రుడు కీచకుడల్లే వెంటబడ్డాడు, దోవలో నాగురువు బ్రాహ్మీ శేషమ్మ తారసిల్లింది ఆమెవెంటయెవరూలేరు ఆమెను నేనే ఆదుకున్నాను కన్నకడుపుగదూ, నీస్త్రీ నన్ను ద్వేషిస్తున్నా, కూతుర్ని చూచేపోవాలని దిగాను. కాటరాక్టు తీయించుకుందామనిగాదు నీబలగం వచ్చిందనీ మీసేవలందుకుంటున్నారనీ తెలియనదిగాను. నాకసలు వెనలుచాటేది ములగటం తేలటం కుడితిలో పడ్డ యెలుకలాగా అని ముక్కునలుపుకుని పూగుతూ అన్నది యెన్నివ్యవహారాలు చక్కదిద్దుకోవాలి. నాపుత్రరత్నం వల్ల యేమీకాదు నీవల్లే అందర్ని ఆదుకునే ప్రయోజకుడు కాలేదు నాయనా మేంపోతాం గురువుగారికి భిక్ష పెట్టా నాగురువు అందరివద్దనించీ భిక్ష అందుకోరుముట్టరసలు బదరీనాథ్‌లో సేకరించిన రుద్రాక్షలు పడిస్తారు. నేనింటికెళ్తునే సమారాధన చేసుకోవాలి అదోఖర్చున్నదినాకు బట్టలు పెట్టినాసరే డబ్బు పారేసినా సరే నీ స్నేహితుడున్నాడు కంటి వైద్యుడు సిఫారిసు ఉత్తరమిస్తే తీరికున్నప్పుడు కాటరాక్టు తీయించుకుంటాను కృష్ణా తీర ఆచారప్రకారం రైలుఛార్జీలివ్వా ఒక్కరోజుండేవీలులేదు కోడలు యిల్లు కొల్లేరు చేస్తుంది నేను లేకపోతే దానికిమరీ స్వేచ్ఛ. మొగుడేమో పెద్దబ్బాయి అత్తవారింటోజొరబడి అన్నీ మేసేస్తుంటే చూస్తూ కూచుంటాడు అని పనస చదువుతూ, పక్కచూపులు చూస్తూకపటపునవ్వు నవ్వుతూ యింకామిగిలినపనస పూర్తిచేసింది కంటమనిషికుదిరిందా? స్వయంపాకమా? మా అమ్మాయి పనికిరాదు గాబోలు.

అల్లుడు గుండెలమీదిరాయి దిగినట్టుచూసి లేచిపోయి గోద్రెజ్ బీరువాతీసి రొక్కంతెచ్చాడు పుత్రుడు మూటా ముల్లె సద్దేనిలబడ్డాడు వనసదంకం వినిపించినందుకు అత్తగారికి రొక్కమిచ్చాడు రైలుచార్జీలు బావమరిదికిచ్చాడు గురువుగారికి బిక్ష పెట్టాడు. ఆమె రుద్రాక్ష లిచ్చింది.

డబ్బు మరీతక్కువిచ్చాడేమో లోభి అల్లుడని నోట్లకట్ట లావుగావున్నదా లేదా అని చూసి ఇప్పటికి చాలు అన్నాది డ్రైవరొచ్చి, నాటుబెడ్డింగూ, మూటాముల్లె తీసికెళ్ళి డిక్కిలో పెట్టాడు, సౌమిత్రి సౌమిని గురువుగార్ని చెరోరెక్కవట్టుకుని తీసికెళ్ళికార్లోదూర్చారు తరవాతల్లి, అన్న తల్లి తలా చెయ్యి బైటపెట్టి అన్నది నీకు బొత్తిగా విశ్రాంతిలేదే సౌమీ. నువ్వొక్క డికిరా, ఇటుచెంబటుపెట్టక్కర్లేదు. అని ముక్కునలుపుకున్నది.

కారు కదిలిపోయింది. హరికృష్ణ స్కూటరెక్కాడు.

కారు వెనక్కిరాగానే మాచెలెల్ని నర్సింగ్‌హోమ్‌కిపంపు అక్కడ సులోచన డాక్టరమ్మ రిసీవ్ చేసుకుంటుంది. అని స్టార్టు చేసి వెళ్ళిపోయాడు.

వానకురిసి వెలిసినట్టయింది ఇద్దరూ ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

వంటపూర్తి చేస్తున్నారిద్దరూ. వనిపిల్లసాయపడుతూ క్లీన్ చేస్తున్నది. నీళ్ళులేట్‌గావదిలాడు గొట్టం బిగిస్తున్నది. సుడి గాలిలాగా గజలక్ష్మి, కూతురు శ్రీలక్ష్మివచ్చారు గజలక్ష్మి అయిదు నవలలు, కథలపుస్తకాలూ కిందబడేసింది. ఇవిగో

అయిదు బుక్స్ రిటరన్ చేశాము ఇంకా అయిదున్నాయి మా యింట్లో. బియే రిజల్ట్సు పడ్డాయి మా అమ్మాయిపాస్ దానికేమో తోచకపొద్దుపోవటంలేదు. పెళ్ళికుదిరిందిగానీ యింకా ఫైనలైజ్ కాలేదు ఇంకచదవక్కర్లేదన్నారు అత్తారు, పిల్లకేమేమి పెట్టాలో లాంఛనాలేమిటో తెలగానే తాంబూలాలు పుచ్చుకుంటాము. అందాకానువ్వు మాయింటికివచ్చి మంగళారతులు, వరసపాటలు మాఅమ్మాయికి నేర్పాలి. పెళ్ళికి పిలుస్తాము వత్తువుగాని కొత్తనవలలిస్తే చదువుకుంటుంది. లేకపోతే ఇన్‌డోర్ గేమ్సు ఆడదాం రమ్మనినాపనికడ్డు పడుతున్నాది అనినవ్వింది

కూతురు వెళ్లి బుక్‌షెల్ఫ్ కెలికి పుస్తకాలు కిందబడేస్తూ. వదిపుస్తకాలేరింది. ప్యూనువచ్చాడు వాడికిచ్చింది కిచెన్‌లో కొచ్చి. పాతపత్రికలులేవా? అన్నీ అమ్మేశారా? అమ్మరండి నేనుచదవాలి. ఈవిడేమీకొనదు మీరుమంచివేకొంటారు. అని కులికింది.

లేవు వెలపెరిగిపోతే మానేశాం అన్నది సౌమిని.

చుట్టాలొచ్చినట్టున్నారే? యెన్నాళ్లుంటారూ? నీవేసేవా? అని సైగలు చేసింది గజలక్ష్మి.

నావేపుగాదు. ఆయనవేపే సుస్తీబడివచ్చారు. ఆరు వారాలైనా వుండాలన్నాడు స్పెషలిస్టు అన్నది సౌమిని వడియాలు వేయించాలని ప్యాకెట్ కోసంచూస్తున్నది.

యేమిటిరోగం ముఖంచిట్లించి అడిగింది.

యేదో కంటేజియస్ డిసీజ్. అల్మరలోంచి తలయివతలికి తీయకుండానే అన్నది సౌమిని.

అయితే నీకు వీలులేదేమో మాఅమ్మాయే వస్తుంది నేర్పు చిప్స్ ప్యాకెట్ కత్తిరిస్తున్న సౌమిత్రి అన్నది. యెలావస్తుంది? పెళ్లికాబోయే పిల్లగదూ. అంటుకోదూ కాసెట్టీలు పెట్టివినిపించండి నేరుస్తుంది.

గజలక్ష్మి హాల్లోకొచ్చింది ఆమెవెంట వరలక్ష్మి వచ్చింది. ఇద్దరూ సోఫాల్లోకూచున్నారు,

నీకోసం మీయింటి కోస్తే లేవు వీళ్లింటికెళ్లావని వంట మనిషి చెప్పింది. పెత్తనాలెక్కువ నీకు అన్నాది.

పె తనానికిరాలేదు వాళ్ళ వాళ్లు జబ్బుపడివచ్చారని విని చూసి పోదామని వచ్చాను.

వాళ్లా? వాళ్లు నాకు తెలుసులే గుంటూరు జిల్లా పిల్లనివ్వమని అడిగితే నీళ్లు నమిలారు. పిల్లనుచూడటానికి వెళ్లామా? మాటామంతీలేదు. పెట్టెనిండా వెండి సామాను పట్టుచీరలుపెట్టు కెళ్లామా, అవి చూసన్నాయివ్వచ్చే గుడ్డుపెట్టుకుచూశారు పోదాంరా పనిమిదవచ్చా. అనిలేచింది, పెద్దచుట్ట రింగ్‌పెట్టి చుట్టింది. సగంవరకూ అర్ధచంద్రాకారంలో కుడివేపుగా ఫ్లాస్టిక్ మల్లెపూదండలోనెక్ రవిక బాడీస్ కనిపిస్తున్నది నైలాన్ చీర వంటి వంపులు చూపుతున్నది హెవీ మేకప్.

ఇద్దరూలేచారు గేటుదాకా రా సౌమినీ! అన్నాది గజలక్ష్మి

సౌమిని పనివదిలి వెంటవెళ్లేప్పటికి, పూలతోటలో పూలు కోస్తూ, కొమ్మలువిరుస్తు శ్రీలక్ష్మి చెట్లమధ్యగా కంటబడింది. ఫ్యాను మొక్కలు తవ్వి తీస్తున్నాడు.

బాబు మొక్కలిస్తా నన్నారు. లిల్లీదుంపలు తవ్వి తీయా లన్నారు, మాదొరగారడిగారుట.

మరొక కొత్త మనిషి కొమ్మలు కొడుతూ చెప్పాడు,

కొమ్మలు అడ్డదిథంగా పెరిగి బంగ్లా పాడౌతున్న దన్నాడు బాబు శాయిబాబా గుడికి కావాలంటె, కొట్టేసి తీసి కెళ్ళమన్నారు, ఇవాళలారీ అందింది అందుకని కొట్టేస్తున్నాము అదుగో రోడుపక్కన నిలబడింది లారీ. అన్నాడు.

స్త్రీలూ పూర్యమ్లువెళ్లారు సౌమిని వెలవెల పోతూకలవర పాటుతో యింట్లోకొచ్చింది.

అలావున్నవేం సౌమినీ! పడగవిప్పిన పాము కంట బడిందా? అనడిగింది సౌమిత్రి.

లేదు, విశ్వరూపసందర్శనమైంది, అని మొహం అద్దు కున్నది కొంగుతో.

సౌమిత్రి చల్లని మంచి నీళ్లందించింది? కూచో. అని పేము కుర్చీ తెచ్చి కూచోబెట్టింది.

యెందుకని అంటిపెట్టుకుని వుంటావు? వుండాలనుకున్నా వున్నానంతె యెరాయి అయితె నేంపడగొళ్లూటుకోటానికి అని పించింది మరొకడూ యింతే బెస్టమాస్డైస్ అని ఒకభాగ్యశాలి అంటీ, పెళ్లిళ్లు కానిస్తూ మనుషులను స్టడీచెసిన మరొకతార చివరిసారి డైవోర్సిచ్చిందని తెలిసి విలేఖరి అడిగాడు మళ్లా పెళ్లాడు తారా లక్షాధికారిటిగదా? నెవర్, అని పంపేసింది విలేఖరిని.

వంట అయింది, వాళ్ళొద్దండయట్ చూస్తాము : అని మాటమార్చింది సౌమిత్రి.

దీపాలు వేసి, దేముని పటంముందు గులాబీలుంచి, ఉదొత్తులు వెలిగించి దణ్ణం పెట్టింది సౌమిని చిలకలు కొట్టిన జామపండు వగిలిననిమ్మపండు, పొట్లలిచ్చిన దానిమ్మపండు గుర్తువచ్చి కోసుకొద్దామని దొడ్డివేపు వెళ్ళింది, అక్కడఫుల్ గ్రెడెన్‌లో నిలబడి వున్న మనిషిని చూసి నిలబడిపోయింది. హాలులో కెళ్ళి చూస్తే సౌమిత్రి టెంపరేచర్ తీసి చూసి రిపోర్టు మీదరాస్తున్నది మరొకగదిలో వున్న లలితాంబ అనే హరికృష్ణ చెల్లెలుకి పండురసం అందించి, బాగాక గ్లాసు కడిగి బల్ల మీదుంచ్చింది, వాంతి కాకుండా వుండగలందులకి తెల్లని టాబ్లెట్ యిచ్చింది.

బుగ్గనపెట్టుకోండి మింగరాదు నమలరాదు. అని చెప్పి వచ్చింది సౌమినిని చూసి యేమిటన్నట్లు చూసింది.

"రా. చేతులుకడుక్కో నీళ్లివ్వరు, కాళ్ల బేరానికొచ్చి నట్టున్నారు దొడ్డివేపు జామిచెట్టునానుకుని నిలబడివున్నారు. ఇద్దరూ దొడ్డివేపు వెళ్లారు.

సౌమిని నిలబడివున్నది సౌమిత్రి కిందకుంటబడి సన్నగా యేడుకవందుకున్నది.

యుద్ధం చేయలేనని విల్లమ్ములు కిందబడేసి విషాదంలో కెళ్లిన అర్జునుని లాగా కనబడింది సౌమిత్రి తలమీద రాచింది సౌమిని.

నిన్ను చూస్తే దిటవువస్తుందని వచ్చాను సౌమినీ నాల్రోజులు నీతోగడిపితే వైకల్యంపోయిశాంతి లభిస్తుందని వున్నాను

సౌమినీ నన్ను పంపేయుటకు, అవకాశం అందినప్పుడల్లా అవమానిస్తాడు తనవాళ్ళున్నారు నొవ్వవాడు తారని మోపకారి మాటలతో యెటన్నా సౌమ్మని పలహాయిస్తాడు. వెంటబెటు కెళ్లి యెవరింటోనే దింపివోతాడు యేమిచూసి దీన్ని తెచ్చాడని మోహం మీదే అంటే వింటూచూస్తు వుండివోతాడు యెప్పుడూ శత్రువక్షమే నేమినీ నేరమొకచోటా శిక్ష మరొకచోటా నాకళ్లూ చెవులూనన్ను లొంగదీశాయి అయినాఫామ్ చూసిజెట్టి అనుకున్నాను అంతాకల్ల ననుసౌమ్మనకు అవి సౌమిని కళ్లు కావించుకుని మొహందాచుకున్నది. సౌమిని అటుచూపింది. దీనంగా చూస్తున్నాడాఫీసర. చెట్టునానుకునే వున్నాడు.

చేతులు మొహానుంచుకున్నది సౌమిత్రి.

నన్ను నిరాదరించి పూరుకోడు మరొకరు బాగా నొప్పించి అవమానించి అప్పులోకిలాగాక వెనక్కులాతిరిగి వెతుకుతూ వస్తాడు మార్పులేదు. నన్ను కెళ్లమనకు నారక్తంలో డైకోర్సనే అలవాటులేదు. నువ్వు చెప్పింది నిజమేనేమో కర్మగతి. మరోడైనా యింతేనేమో అంటున్నది సౌమిత్రి

ఆఫీసర్ మెల్లిగా అడుగులేస్తూ వచ్చి ఆగిపోయాడు.

సారీమేడమ్ నాకామే ఆధారం ఆమెరాక పోతేనిరాధారమై, ఏకాకినై, పతనం చెందుతాను. దిద్దుకుంటాను అని కర్చిఫ్‌తీసి మొహం అద్దుకున్నాడు సి ఐ డి ఆఫీసర్.

జీవిత సంగ్రామానికి సుముఖురాలిని చేస్తూ సౌమిని సౌమిత్రిని లేవదీసి తీసికెళ్ళి స్పేర్‌బెడ్‌రూమ్‌లో బెడ్‌ముదుంచి సాఫ్ట్‌డ్రింక్ అందించి ఫాస్‌వేసింది.

విశ్వరూపం చూశావుగా సౌమిత్రీ జీవితంపడిలియెటూపో. లేము. దీన్ని యెంజాయ్ చేయటం అలవాటూ చేసుకోవాలి నెర్గేదేనీవే సుమా అని దొడ్డివేపు వెళ్ళింది.

ఆఫీసర్ మళ్ళీ చెట్టుబోదెకు ఆనుకుని నించుని డీలాపడి నట్లు కనిపించాడు,

సగం దూరం వెళ్ళి నమస్కారం చేసి చెప్పింది

సారీ సర్ దుఃఖం కట్టలు తెచిచుకుంది కొంతవుధృతం తగ్గనీయండి నేనే తెచ్చి మీక్వార్టర్సులో మీవద్దదింపుతాను పుట్టింటికీ వరుగెత్తలేదంటే అక్కడానిరాదరణా అవమానమే యెదురౌతాయని అర్ధం మీరేం చేసినా మన్నిస్తున్నదంటే మిమ్మల్ని వదిలిపోలేదనే స్పష్టమౌతున్నది కాకపోతే యుద్ధం చేయలేకపోతున్న దంతే దాని మాటలు విన్నారుగా మానవ సేవచేస్తు పాటిస్త్రీకి సాయపడుతూ పూరటపొందుతున్నదీ వారం రోజులూ మీయిద్దరినీ విడదీయాలని నాకులేదు. దానికి వేరే మార్గం చూపాలనీ లేదు పబ్లిక్‌లైఫ్‌లో విధ్యుక్త ధర్మం నెర వేరుస్తు ప్రమోషన్లు పొందుతూ యెంతపేరు తెచ్చుకున్నారో ప్రైవేట్ లైఫ్‌లో గూడా మీరంతపేరూ తెచ్చుకోవాలనే నా కోరిక పబ్లిక్‌లైఫ్‌లాగాప్రైవేట్ లైఫ్ గూడా చాలా విలువైనదే అని యింట్లోకి వెళ్లిపోయింది సౌమిని.

ఆఫీసరు ఆలోచిస్తు సౌమిని మాటలు గుర్తుచేసుకుంటూ దొడ్డి వేపునించి వీధివేపు వెళ్లి గేటువేపు వడిచాడు.

-(-)-